TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 08 బుధవారం, జూలై 22, 2026 పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 08 22-07-2026 (WEDNESDAY) PAGES: 4 RS : 5/-

### ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌కు యూఏఈ అండ..

## రూ. 100 కోట్లతో తొలి పెట్టుబడి



**అమరావతి, జులై 21**ఏపీ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు వేస్తున్నాయి. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన వేదికగా జరిగిన అంతర్జాతీయ చర్చలు ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులుగా మారుతున్నాయి. రాష్ట్రాన్ని అంతర్జాతీయ ఆహార శుద్ధి హబ్‌గా మార్చే దిశగా ప్రతిష్టాత్మకమైన యూఏఈ ఫుడ్ క్లస్టర్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సాకారమవుతోంది.దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ప్రతిష్టాత్మక ఒప్పందం సాకారమైంది. ఆంధ్రప్రదేశ్?లో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖూజు) ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా భేటీ అయింది. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై సీఎంతో యుఏఈ ప్రతినిధుల బృందం చర్చించారు.నేరుగా అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి: ఈ ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. తాజాగా జరిగిన చర్చలతో ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చాయి. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) రంగంలో రాష్ట్రవ్యాప్తంగా బలమైన వాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య అధికారిక భాగస్వామ్యం కుదిరింది. రాష్ట్రంలో విస్తారంగా పండే మామిడి, అరటి, కోకో సహా వివిధ రకాల నాణ్యమైన ఉద్యానవన పంటలను గల్ఫ్ దేశాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు నేరుగా ఎగుమతి చేసేలా ఈ వ్యాల్యూ చైన్‌ను నిర్మిస్తారు.దీనివల్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడమే కాకుండా, స్థానిక రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుంది. అలాగే ఆహార శుద్ధి రంగంలో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో యూఏఈ దేశ ప్రతినిధులతో పాటు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల విభాగం, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఞూజుణదీ) ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం రాష్ట్ర వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి కొత్త ఊపును ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

### షూటింగ్ సెట్స్‌లో బాలకృష్ణ

## మోకాలికి గాయం

### స్పందించిన కల్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్



**హైదరాబాద్** :నటసింహం నందమూరి బాలకృష్ణ షూటింగ్‌లో గాయపడ్డారు. గోపీచంద్ మలినేని సినిమా షూటింగ్‌లో భాగంగా కాకినాడలో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. కాకినాడ పోర్టు వద్ద సినిమాకు సంబంధించి ఫైట్ సీన్ షూట్ చేస్తుండగా మోకాలికి గాయమైనట్లు తెలిసింది. దీంతో వెంటనే బాలయ్యకు వైద్యులు ట్రీట్?మెంట్ అందించారు. అనంతరం బాలకృష్ణ పోర్టులోనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటన కారణంగా మూవీటీమ్ షూటింగ్ నిలిపి వేసింది. అయితే ఈ ఘటనపై టాలీవుడ్ అగ్రహీరోలు నందమూరి కల్యాణ్ రామ్, జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. బాలయ్య త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ వేర్వేరుగా ఎక్స్?లో పోస్టులు షేర్ చేశారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలను

## వేధిస్తే వదిలిపెట్టం.



**హైదరాబాద్** :ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు రైతు డిక్లరేషన్ గురించి ఇచ్చిన అబద్ధపు హామీల వీడియోను ప్లే చేశారు. ఇచ్చి న ఒక్క హామీ అయినా అమలు చేశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిం ర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటు ంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపా డుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలు గురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కేటీఆ ర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాట్లాడితే ఒక్క టే చిల్లర మాట మాట్లాడుతడు.. ఏ జాతి నీది అంటడు.. రేవంత్ రెడ్డి ఏ జాతో కూడా నీకు చెప్పాల్సిన టైం వచ్చింది. ఉద్యమం సమ యంలో ఉద్యమకారుల మీదకి తుపాకీ తీసుకు పోయిన పోరంబోకు జాతి అయితే మాది కాదు. వలస పాలకుల సంక నాకుతూ సమైక్య వాదుల సంచులు మోసిన దగుల్బాజీ జాతి మాది కాదు.. తెలంగాణ తొలి ప్రభుత్వంలో రూ.50 లక్షలకు ఒక ఎమ్మెల్యే కొనాలని చూసి దొరికిపోయిన లుచ్చా జాతి అయితే మాది కాదు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల మీద వందల కొద్దీ కేసులు వేసి ఆపాలని చూసిన దివానాగాళ్ల బ్యాచ్ అయితే మాది కాదు.. అబద్ధాలు, విద్వేషాలు, బూతులతో ప్రజలను రెచ్చగొట్టి బతికిన చిల్లర జాతి మాది కాదన్నారు.

### ఎల్ నినో సవాళ్లకు తెలంగాణ సర్కార్

## పక్కా ప్రణాళిక

**హైదరాబాద్, జులై 21:**





ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసా యం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రైతులకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగం పెంచి ఆర్థిక భారం తగ్గిస్తామని చెప్పారు. ఎల్ నినో కారణంగా వర్షాకాలంలోనూ వేసవిలో ఉన్నంత విద్యుత్ డిమాండ్ ఉందని వివరించారు. గ్రిడ్ స్థిరత్వానికి స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాల వారీగా కూడా ఎల్ నినో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

### 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

## విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి'

- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా?
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జికి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్



**న్యూ ఢిల్లీ:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

### పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న

## హరీష్ రావు

**హైదరాబాద్, జులై 21:**



ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీష్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీష్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీష్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

### ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో

## ఆలస్యం చేయవద్దు



**హైదరాబాద్, జులై 21:** ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందజేశారు. మంగళవారం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి కార్యాలయంలో ఉద్యమకారుల ఎంపిక కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు.కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆమె పేర్కొన్నారు. ఉద్యమ కారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగిన తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు.

### ఒట్ల మీద ఉన్న శ్రద్ధ..

## నీటి బొట్ల మీద పెట్టు





**హైదరాబాద్:** కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడి యాతో మాట్లాడుతూ. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు.నీళ్లు రాకున్నా. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు సమ్మక్క బ్యారేజీ నుంచి 105 టీఎంసీల నీరు కిందకు పోయిందని తెలిపారు. నీళ్లన్నీఆంధ్రాకు తరలిపోయాయని పేర్కొన్నారు.

## బి.సిల సబ్సిడీ రుణాలకై, బి.సి అభివృద్ధి శాఖ కు నిధులు కేటాయించాలి

### - రజక నేత జక్కుల వెంకటరమణ



**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వర్గాలలోని అందరు కులస్థులకు బి.సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్స్ (సబ్సిడీ రుణాలు) అందజేయాలనీ, బీ.సీ సంఘం నాయకులు, రజక సంఘం జిల్లా నాయకులు జక్కుల వెంకటరమణ, ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత మూడేళ్లుగా బీ.సీ లను ఆదుకునేందుకు బీసీ అభివృద్ధి శాఖ కు ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించలేదని అయన ఆరోపించారు. కేవలం బీ.సీ మహనీయుల జయంతులు, వర్ధంతులు నిర్వహించడానికి సరిపోని అరకొర నిధులు మంజురు చేసి, చేతులు దులుపుకుంటోందని ఆరోపించారు. మహనీయుల జయంతుల నిర్వహణకు ఒక్కో కార్యక్రమానికి యాభై వేలు అందించాలని అయన అన్నారు. బీ.సీ అభివృద్ధి శాఖ కు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీ.సీ నిరుద్యోగ యువత కోసం 500 కోట్లనిధులు కేటాయించాలని వారన్నారు. అదేవిధంగా బీ.సీ ప్రభుత్వ హాస్టల్లకు మెరుగైన వసతులు కల్పించడానికి నిధులు మంజూరు చేయాలనీ, వారు కోరారు. గత ప్రభుత్వాలు బీసీలకు కొద్ది మందికి మాత్రమే బీ.సీ బంధు ద్వారా ఒక లక్ష నిధులు అందాయని అన్నారు. పాలకుల మోసపూరిత ప్రకటన వల్ల రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర కుల సోదరులు వేల సంఖ్యలో 15 మందితో సొసైటీ లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు కానీ వారికీ కూడా ప్రభుత్వ నిధులు మంజూరు కాలేదని, అయన అన్నారు. ఇప్పటికైనా ఆయా సొసైటీ లకు నిధులు మంజూరు చేయాలనీ అన్నారు. బీ.సీ కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఏండ్లు గడుస్తున్నా ఇంతవరకు కులాంతర వివాహాల నిధులు రాలేదని అన్నారు. బీ.సీ కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఒక లక్ష రూపాయలకు పెంచాలని, అయన డిమాండ్ చేసారు. మొత్తంగా బీ.సీ లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, అన్నారు. పాలకులకు సమాజంలో యాభై శాతానికి పైగా బీ.సీ ల ఓట్లు కావాలి గాని బీ.సీ ల సమస్యలు పట్టవని జక్కుల ఆరోపించారు. ఇప్పటికైనా బీ.సీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని అయన డిమాండ్ చేసారు.

# సేవతో శిఖరాగ్రానికి..

- ●డాక్టర్ కీర్తన యాదవ్‌కు జాతీయ గౌరవం
- ●భారత వైద్యుల సంఘం జాతీయ సామాజిక సేవా పురస్కారం
- ●అందుకున్న తెలంగాణ యువ వైద్యురాలు




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** వైద్య సేవలను ప్రజాసేవతో మేళవించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన తెలంగాణ యువ వైద్యురాలు డాక్టర్ ఎన్. కీర్తన యాదవ్ ప్రతిష్ఠాత్మక భారత వైద్యుల సంఘం (ఐఎంఏ) జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకొని రాష్ట్రానికి అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. చిన్న వయసులోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆమె సేవలకు లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది నామినేషన్లను పరిశీలించిన అనంతరం, సామాజిక సేవలో విశేష కృషి చేసిన కేవలం 25 మంది వైద్యులను మాత్రమే ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో వైద్యుడికి మాత్రమే అవకాశం లభించగా, తెలంగాణ నుంచి డాక్టర్ కీర్తన యాదవ్ ఎంపిక కావడం రాష్ట్ర వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఆమె ఈ గౌరవాన్ని అందు కున్నారు. దేశ నలుమూలల నుంచి ఎంపికైన ప్రముఖ వైద్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన యాదవ్ సేవలను భారత వైద్యుల సంఘం ప్రత్యేకంగా ప్రశంసించింది. ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాలలో మత్తుమందు వైద్య విభాగం (అనస్థీషియాలజీ)లో సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కీర్తన యాదవ్, మరోవైపు డాక్టర్ నారి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకురాలిగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ప్రాణరక్షణకు ఉపయోగపడే గుండె-శ్వాస పునరుద్ధరణ (సీపీఆర్) శిక్షణ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, యువతలో ఆరోగ్య చైతన్యం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి చేరువయ్యారు. వైద్య సేవను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కీర్తన యాదవ్‌కు ఈ జాతీయ పురస్కారం దక్కడం ఆమె సేవలకు దేశస్థాయిలో లభించిన గుర్తింపుగా వైద్య రంగ ప్రముఖులు పేర్కొంటున్నారు.వైద్య వృత్తిలో నిబద్ధత, సామాజిక సేవలో అంకితభావం, ప్రజల పట్ల బాధ్యత కలిసివస్తే ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో డాక్టర్ కీర్తన యాదవ్ మరోసారి నిరూపించారు. ఆమె సాధించిన ఈ గౌరవం తెలంగాణకే కాకుండా యువ వైద్యులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని వైద్య, సామాజిక వర్గాలు అభినందిస్తున్నాయి.

## బాలాజీ నగర్ యువకుడు అదృశ్యం, కేసు నమోదు



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన సాయికుమార్ (25) అనే యువ కార్పెంటర్ అదృశ్యమయ్యాడు. జూలై 21న ఉదయం 4:30 గంటలకు పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాలేదు. అనంతరం తన అక్కకు ఫోన్ చేసి బంధువుల మాటలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, అందుకే ఇంటి నుంచి వెళ్లిపోతున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి సోమనారాయణ ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి ఆచూకీకోసంపోలీసులుగాలింపుచర్యలు చేపట్టారు.

## నందమూరి జానకి రామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండకల్ అంగన్వాడి కేంద్రంలోని చిన్న బాల బాలికలకు కుర్చీలు డ్రై ఫ్రూట్స్ అందజేసిన ట్రస్ట్ చైర్ పర్సన్ నందమూరి దీపిక జానకిరామ్....





**ఆదాబ్ సైబరాబాద్,శంకర్పల్లి:-**నందమూరి జానకిరామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండకల్ అంగన్వాడి కేంద్రంలోని చిన్న బాలబాలికలకు కుర్చీలు, డ్రై ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నందమూరి ట్రస్ట్ చైర్ పర్సన్ నందమూరి దీపిక జానకిరామ్ మాట్లాడుతూ... కీర్తిశేషులు నందమూరి జానకిరామ్ సేవ భావాలను స్థిర స్థాయిగా అందించాలనే సేవభావంతో నందమూరి జానకిరామ్ ట్రస్టు నిర్వహించడం జరిగింది. ప్రతి బాలికకి విద్య ప్రోత్సాహము, పేద విద్యార్థులకు విద్య సహకారము, చిన్నారుల సంక్షేమము, దివ్యాంగులకు చేయూతనిచ్చే సహకారం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అభివృద్ధి చేయుట ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని అన్నారు. మా తాత నందమూరి తారక రామారావు, మా మామయ్య నందమూరి హరికృష్ణ, నా భర్త నందమూరి జానకిరామ్ ఆశీర్వాదాల వలన నేను ఇటువంటి సేవా కార్యక్రమము మరింత ముందుకు వెళ్లడానికి ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని, బాధ్యతని, నందమూరి పేరు జ్ఞాపకమే కాకుండా వారి సేవ కార్యక్రమాలను మరింత విస్తరింప చేయాలనే సంకల్పంతో ప్రయాణాన్ని మొదలు పెట్టాము అని అన్నారు. ప్రతి అవసరమైన కుటుంబాలకు, విద్యార్థులకు, ఎల్లవేళలా సహాయ సహకారాలు నందమూరి ట్రస్టు ఎప్పుడు అందుబాటులో ఉం టుందని విద్యార్థుల సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే నం దమూరి ట్రస్టు ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాకల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## భర్తతో గొడవ, ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యం



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** జేజే నగర్, యాప్రాల్‌కు చెందిన దాసరి శ్రావణి (28) తన ఇద్దరు కుమారులు అవినాష్ (9), యశ్వంత్ (7)తో కలిసి అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 16న భర్త సుమంత్‌తో కుటుంబ కలహాలు జరగడంతో అతడు స్వగ్రామానికి వెళ్లాడు. అనంతరం శ్రావణి పిల్లలతో ఇంట్లోనే ఉండేది. జూలై 19 ఉదయం శ్రావణి చెల్లి అనూష ఇంటికి వెళ్లి చూడగా, శ్రావణి, ఇద్దరు పిల్లలు ఇంట్లో కనిపించలేదు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా వారి ఆచూకీ లభించలేదు. దీంతో అనూష ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. శ్రావణి, పిల్లల ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా జవహర్‌నగర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 641 ను రద్దు చేయాలి.

- ●రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పై పోరాడేందుకు సమాయత్తం.
- ●ఈ డంపింగ్ యార్డు ను వ్యతిరేకించే వారందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.
- ●సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ.



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ జులై21 :**రంగారెడ్డి జిల్లా కొత్తూరు సిద్ధాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 641 జీవో ను రద్దు చేయాలని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 02 వ తేదీ నాడు సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయటం కోసం 641 జీవో ను తీసుకువచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ.ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు విడి విడిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాయి.. ఇలా ఈ అంశంపై విడి విడిగా కాకుండా ఐక్య పోరాటం కొరకు లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అనంతరం అన్ని పార్టీలు , ప్రజా, కుల సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని జరిగిన సమావేశంలో అందరి నిర్ణయం మేరకు " సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ" ని ఎన్నుకోవడం జరిగింది.. ఈ "సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ" మొదటి సమావేశం మంగళవారం నాడు షాద్ నగర్ దేవి గ్రాండ్ హోటల్ నందు చైర్మన్ రాంబాల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిటీ లో చిన్న మార్పులు చేస్తూ తీర్మానం చేశారు. అనంతరం ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం విస్తృతంగా చర్చించారు.. ముందుగా ఈ కమిటీ డంపింగ్ యార్డ్ వల్ల నష్ట పోతున్న గ్రామాలు మరియు మండలాల కమిటీలను ఏర్పాటు చేసుకుంటూ ప్రజలను ప్రత్యక్ష కార్యాచరణ కోసం సమాయత్తం చేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో, కూరగాయల సాగుతో హైదరాబాద్ మహానగరానికి అన్నం పెట్టిన ఆ పల్లె సీమలు నేడు విష వాయువుల కోరల్లో చిక్కుకుంటాయి అని, స్వచ్ఛమైన గాలి, మంచినీటితో ప్రశాంతంగా సాగుతున్న జనజీవనం అస్తవ్యస్తం అవుతుందన్నారు.. ఈ డంపింగ్ యార్డు వల్ల ఒక సిద్ధాపూర్ గ్రామమే కాదు చుట్టు పక్కల సుమారు 30 కిలో మీటర్ల మేర అన్ని ప్రాంతాలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తీరని అన్యాయం తప్ప ఉపయోగం లేదన్నారు. కనుక ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ సలహా దారులు వంగూరి గంగి రెడ్డి, అబ్దుల్ రబ్ జామి, వర్కింగ్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), కన్వీనర్ పినపాక ప్రభాకర్ (కార్మిక నేత), కో ఆర్డినేటర్లు తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), టీజీ శ్రీనివాస్ (టీయూ జేఏసీ), కో-చైర్మన్లు సత్యనారాయణ (బిఆర్ఎస్ ), మోహన్ సింగ్ (బీజేపీ) , బుద్దల జంగయ్య (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సిపిఎం), పెంటనోళ్ల నరసింహ (ఎమ్మార్పీఎస్), బొజ్జ శ్రీనివాస్ రెడ్డి (సిద్ధాపూర్) , బాలస్వామి (సిద్ధాపూర్) , రజిత (ఖాజా గూడ తండా) , కో-కన్వీనర్లు అర్జున్న (టిపిఎఫ్) , రవీంద్రనాథ్ (పీఏసీ) , ప్రశాంత్, (బీసీ జన సేన), వి శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ) , పవన్ (ఏఐఎస్ఎఫ్ఐ) , సత్యనారాయణ (పీపీ జాక్ ) , వర ప్రసాద్ (బీసీ సేన) , బిత్యా నాయక్ (ఎల్ఎచ్పిఎస్) , మరియు శ్రీధరా చారి (సిద్ధాపూర్) పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు



**ఆదాబ్ సైబరాబాద్, కాప్రా:** గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆగస్టు 2న శ్రీ మైసమ్మ, పోచమ్మ, విజయదుర్గమ్మ బోనాలను, ఆగస్టు 3న అమ్మవారి ఫలహార బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే జూలై 30న బొడ్రాయి పండుగ అభిషేకాలు, జూలై 31న అలంకరణ పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ల ప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/26/A4985
ADAAB CYBERABAD

# ఘనంగా సారథి నగర్ ముస్లిం సోదరుల వన సమారాధన.

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారధి నగర్ లో ఆరిఫ్ అండ్ టీం ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల, వన సమారాధన కార్యక్రమం రామన్న పేట జంగం మామిడి తోటలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి స్థానిక ముస్లిం సోదరులు, ఈ కార్యక్రమంలో హాజరు అయి వివిధ రకాల వంటకల తయారీలో ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ, ఉత్సాహంగ వంటలు వండి, వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలను ప్రోత్సహిస్తూ, ఓటమిని మరో గెలుపుగా వారిని అభినందించి వారిని, ఉత్తేజ పరుస్తూ క్రీడలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా అందరూ సమూహంగా నమాజ్ చేసే దిశగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రదేశంలో నమాజు ఆచరించి ఆ అల్లాహ్ యొక్క దీవెనలు పొందారు. నమాజ్ అనంతరం వివిధ వంటకాలతో తయారైన విందులో అందరూ కలసి సహపంక్తి భోజనం చేశారు. చివరగా ఈ కార్యక్రమం ఆవశ్యకత, మన ఆధ్యాత్మిక విషయాలను తెలిపే విధంగా మన సారధి నగర్ ప్రాంత వక్తలచే దైవ గ్రంథం ఖురాన్ యొక్క ఆవశ్యకతను, నమాజును ఆచరించే పద్ధతులను, సమాజంలో మన పాత్ర, మన జీవన విధానంలో ఆచరించే పలు సూచనలు చేస్తూ, మన దైవ గ్రంథం ఖురాన్ సూచించిన విధంగా మన తల్లితండ్రులను, ఆత్మీయులను ఏ విధంగా గౌరవించి మన్ననలు పొందాలి అనే కొన్ని దైవ సంబంధం సూక్తులను వివరించారు. చివరగా కార్యక్రమ నిర్వాహకుడు ఆరిఫ్ మాట్లాడుతూ, ఈ వన సమారాధన కార్యక్రమం నా ఒక్కడిది కాదని మేము తలపెట్టిన ఈ కార్యక్రమంలో మీ అందరి ప్రోత్సాహ బలమే ఈనాటి కార్యక్రమ విజయమని ఇటువంటి వన సమారాధన కార్యక్రమం మానవ సంబంధాలను, బలోపితం చేసి సమాజంలో ఐక్యతను, పెంపొందిస్తుందని, ఇది ఆరంభం మాత్రమే అని ఇంకా ఇటువంటి అనేక కార్యక్రమాలకు నాంది పలికే శుభదినం జూలై 19వ తేదీ ఆదివారం అని ఇది మన అందరికీ గుర్తుండిపోయే పర్వదినం అని మనమంతా ఇదేఐక్యత తో ఇంకా ఇటువంటి అనేక కార్యక్రమాలను భవిష్యత్తులో సమూహ భావన చాటే విధంగా నిర్వహించుకోవాలని, కొనియాడుతూ, ఈ కార్యక్రమంలో భాగం పంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారధినగర్ ముస్లిం మత పెద్దలు, సహోదరులు యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌పై సమన్వయంతో పనిచేయాలి: వజ్రేష్ యాదవ్



**ఆదాబ్ సైబరాబాద్, మేడిపల్లి :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడిపల్లిలోని ఓం విహార్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేసి ఎవరూ అన్యాయంగా ఓటరు జాబితా నుంచి తొలగించబడకుండా చూడాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరికి ఎస్ఐఆర్ సేవలు అందాలి

**ఆదాబ్ సైబరాబాద్, కాప్రా:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు శ్రీహరి పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచనల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్, దండ్ల మురళీ, పూర్ణ యాదవ్, కొబ్బరినూరి నాగశేషు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందూ స్మశాన వాటికను యథాతథంగా కొనసాగించాలి: ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్





**ఆదాబ్ సైబరాబాద్, చర్లపల్లి:** చిన్నచర్లపల్లిలోని హిందూ స్మశాన వాటికలో ఇతర మతాలకు స్థల కేటాయింపులు జరుగుతున్నాయనే సమాచారం నేపథ్యంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆదివారం స్మశాన వాటికను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. స్థానికులు, కుల సంఘాల నాయకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాలుగా హిందువుల అంత్యక్రియల కోసం వినియోగిస్తున్న స్మశాన వాటికను అదే ఉద్దేశంతో కొనసాగించాలని కోరారు. స్థానికుల మనోభావాలను గౌరవిస్తూ, ఇతర మతాలకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం వేరే ప్రాంతంలో కేటాయించాలని సూచించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి స్మశాన వాటిక యథాతథంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తరలించాలి.. బీజేపీ తీర్మానం

**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి:** జవహర్‌నగర్ డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. డివిజన్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డంపింగ్ యార్డు సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలగని ప్రాంతానికి డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.



# బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆదివారం హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు బండి రమేష్‌కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, లక్ష్మయ్య, క్రాంతి, కలికోట శంకర్, రాము, శ్రీకాంత్ పటేల్, మోహిత్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





# వరద ప్రవాహాలు కాజ్‌వేల వద్ద పోలీస్ బందోబస్తు

**3 కాజ్ వేల వద్ద బందోబస్తు బారికేడింగ్ ఏర్పాటు**

**- నార్లపూర్(మేడారం) ఎస్సై అచ్చ కమాలకర్**






**ఆదాబ్ సైబరాబాద్, (ములుగు జిల్లా ప్రతినిధి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నథ్ కేకన్ ఐపీఎస్ సూచనలతో నర్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలకమైన కాజ్‌వేలను ఎస్సై కమాలకర్ అధ్వర్యంలో పోలిసులు ఊరట్టం కాజ్‌వే, కొత్తూరు కాజ్‌వే, ఎల్బాక లెవల్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. మూడు ప్రాంతాల్లోనూ మధ్యస్థం నుండి అధిక స్థాయిలో నీటి ప్రవాహం ఉండటాన్ని గుర్తించారు. ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు వెంటనే బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాద ప్రాంతాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నియంత్రించారు.

కాజ్‌వేలపై, రహదారిపై ఉన్న అడ్డంకులను జీజదీ సహాయంతో తొలగించారు. ప్రయాణికులు ఎవరూ నీటిలోకి వెళ్లవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, అత్యవసరమైతే వెంటనే సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఎస్ఐ కోరారు. పోలీస్ శాఖ అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని ఎస్సై స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావానికి ముందస్తు కార్యాచరణ.

**రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్**

**ఆదాబ్ సైబరాబాద్, రంగారెడ్డి:** ప్రకృతి వైపరీత్యాలను అరికట్టడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు, నివారణ చర్యలతో నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి ఎల్‌నీనో సంసిద్ధత సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సవ్యసాచి ఘోష్, వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని స్పీకర్ సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా ఉలవ, పెసర, కంది, మినుములు, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, డ్రిప్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో ఉద్యాన, పూలు, పండ్ల తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో 'తెలంగాణ జలసిరి' కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. మిషన్ భగీరథలో పైపు లీకేజీలను వెంటనే పరిష్కరించి నీటి వృథాను అరికట్టాలని, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని స్పీకర్ సూచించారు. వివిధ శాఖలు తమ కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాయి.

# రూ.500 కోట్లతో ఆసుపత్రి కట్టారు - సేవలు మాత్రం అందట్లేదు : ఇక అంతా సర్కారు దయ!

**గోదావరిఖని:**ఇప్పుడున్న ఆసుపత్రి, వైద్య సౌకర్యాలు అక్కడి ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు. అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే ఇప్పటికే దాదాపుగా నిర్మాణం పూర్తైన ఆసుపత్రి భవనం వినియోగంలోకి రావాలి. రోగులకు సకల సౌకర్యాలు అందించాలంటే ఇంకా రూ.100 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధులన్నీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సింగరేణి ఇచ్చినవే. మిగిలిన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే అందుబాటులోకి రానున్న పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 355 పడకల ప్రభుత్వాసుపత్రిపై 'ఈటీవీ-ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ప్రభుత్వ సార్వజనీయ ఆసుపత్రి నిర్మాణంలో నిధుల కొరత కారణంగా జాప్యం జరుగుతోంది. సామాజిక బాధ్యతగా సింగరేణి యాజమాన్యం అక్కడ ప్రభుత్వాసుపత్రి సహా బోధన కళాశాల నిర్మాణానికి రూ.510 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో అక్కడ మెడికల్ కాలేజీతో పాటు 355 పడకలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు. వైద్య కళాశాల నిర్మాణం



పూర్తైనా, ప్రస్తుతం ఇచ్చిన నిధులు అయిపోవడంతో హాస్పిటల్ భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. మంచినీటి, మురుగు నీటి వ్యవస్థ, పెయింటింగ్, ఇతర మౌలిక వసతులకు సంబంధించి దాదాపు రూ.45 కోట్ల విలువైన పనులు మిగిలిపోయాయి.రూ.100 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ : దీంతో పాటు ప్రహరీ గోడ, మార్చురీ, కళాశాల నుంచి ఆసుపత్రికి ఫుట్? ఓవర్ బ్రిడ్జ్, ఎస్టీపీ, వెయిటింగ్ హాల్, సెంట్రల్ కిచెన్ లాంటి అదనపు వసతుల కల్పన కోసం మరో రూ.55 కోట్లు కావాల్సి ఉంది. మొత్తం రూ.100 కోట్లు కేటాయిస్తే పూర్తి స్థాయిలో అత్యాధునిక వైద్య సేవలు అక్కడ అందుబాటులోకి వస్తాయి. సింగరేణి యాజమాన్యం మళ్లీ నిధులు ఇచ్చే నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి."మరో రూ.100 కోట్లు కేటాయిస్తే బిల్డింగ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ఫినిషింగ్ వర్క్ మాత్రమే మిగిలిపోయింది. ఇందులో ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ కూడా లేదు. దాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలి. గుండెకు సంబంధించిన సెంటర్? కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. సరిపడా నిధులు లేక పనులు నత్తనడకన నడుస్తున్నాయి" - స్థానికులుపూర్తైతే మొత్తం 600 పడకలు అందుబాటులోకి : ప్రస్తుతం సింగరేణిలో 120 పడకల ఆసుపత్రి, క్రిటికల్ కేర్ యూనిట్, 80 పడకల ఆసుపత్రుల ద్వారా రోగులకు సేవలు అందుతున్నాయి. 355 పడకల ఆసుపత్రి పూర్తైతే మొత్తం 600 పడకలు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అన్ని వైద్య విభాగాలకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ సేవలు సైతం అందుతాయి. క్యాథ్ ల్యాబ్, ఎంఆర్?ఐ లాంటి సౌకర్యాలు కల్పిస్తే రోగులు మరోచోటుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. దీంతో వీలైనంత త్వరగా కొత్త ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయిస్తే ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తై, అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మార్కెట్ గల్లీలో చెత్త కుప్పలు..



**ప్రజారోగ్యంతో చెలగాటమా?** ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్‌నగర్ మార్కెట్ గల్లీ ప్రధాన రహదారిపై సోమవారం కూరగాయల మార్కెట్ ముగిసిన అనంతరం చెత్త కుప్పలు పేరుకుపోయి రెండు నుంచి మూడు రోజుల పాటు అలాగే ఉ ండిపోతున్నాయి. ఫొటోలో కనిపిస్తున్నట్లుగా రహదారి మధ్యలోనే కూరగాయల వ్యర్థాలు, ప్లాస్టిక్ సంచులు, చెత్త పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత రెండు రోజులుగా వాతావరణం మారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెత్త కుళ్లిపోవడంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి సమస్య ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు మార్కెట్ ముగిసిన వెంటనే చెత్తను తొలగించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సోమవారం మార్కెట్ అనంతరం ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి వెంటనే చెత్తను తొలగించాలని, లేకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# రాజీవ్ యువ వికాసంపై నీలినీడలు

**హనుమకొండ:** నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టి న రాజీవ్ యువ వికాస పథకం అటకెక్కినట్టేనా? రెండేళ్ల క్రితం ఈ పథకం తెరమీదికి వచ్చింది. యూనిట్ల మంజూరీ కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులు ప్రస్తుతం అతీగతీ లేకుండా పోయాయి. దరఖాస్తుదారులు




రుణాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. దీని గురించి ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేదు.దరఖాస్తుదారులు సంబంధిత కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా రు. ఈ పథకం విషయంలో అధికారులకు కూడా స్పష్టత లేకపోవడంతో ఏమీ చెప్పలేక పోతున్నారు. ప్రభుత్వం మొదట్లో రాజీవ్ యువ వికాస పథకం గురించి గొప్పగా ప్రచారం చేసింది. నిరుద్యోగ యువతకు లేనిపోని ఆశలు కల్పించింది. 2025 జూన్ 2 నుంచి అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువత నుంచి ధరఖాస్తులను స్వీకరించింది. మంజూరైన యూనిట్ల మేరకు పత్రాలను అర్హులకు పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. చివరి క్షణంలో రుణాల పంపిణీ వాయిదా పడింది. తాజాగా తిరిగి ప్రభుత్వం ఈ పథకంపై ఆశలు రేపడంతో యువత ఎదురుచూస్తోంది.

# వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం.. జోగినిలకు ప్రాముఖ్యం

**హైదరాబాద్, జులై 21:** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందు కు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. దర్శనాలు, వికలాంగులు, జోగినిల కు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశా మని.. వారిని జజాజూ గ్యాలరీలో తమతో సమా నంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలి పారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం





జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరు తాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవా ల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయిం చామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తా యి: మంత్రి పొన్నంమహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘన ంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నా మని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటా మన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# మూడేళ్లయినా.. నో 'కేవైసీ'!

**సంగారెడ్డి:** నిజమైన లబ్ధిదారులకే రేషన్ అందేలా చూడటం కోసం రేషన్‌కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్డులోని సభ్యులందరూ రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచిందింది. కానీ, ఈ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. రేషన్‌కార్డులో సభ్యులకు అన్నపూర్ణ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 10 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 35 కిలోలు, ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అయితే, కార్డుల్లో సభ్యులుగా ఉన్నవారు చనిపోయినా వారి పేర్లు కార్డులో కొనసాగుతున్నాయి.వారికి పేరిట కుటుంబ సభ్యులు రేషన్ కోటా తీసుకుంటున్నా రు. ఇలాంటి వారిని గుర్తించి తొలగించేందుకు ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. ఈమేరకు లబ్ధిదారులు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ పాస్ మిషన్‌లో వేలి ముద్ర వేయడం ద్వారా కేవైసీ నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ, రేషన్‌కారు లబ్ధిదారులు ఈ-కేవైసీ చేసుకోవడంలో నిర్లిప్తత



ప్రదర్శిస్తున్నారు. మూడేళ్లలో పలుమార్లు గడువు పొడిగించినా ఇంకా వందశాతం పూర్తికాలేదు. తాజాగా ఈ నెల 31 వరకు ప్రభుత్వం పొడగించింది. అప్పటికీ ఈ-కేవైసీ పూర్తిచ ేయకపోతే లబ్ధిదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉంటుందని అధికారు లు స్పష్టం చేస్తున్నారు.వేలాది మంది దూరంసంగారెడ్డి జిల్లాలో 15,08,162 మంది రేషన్‌కార్డు లబ్ధిదా రులు ఉండగా ఇప్ప టివరకు 11,66,189 మంది (77.33 శాతం) ఈ-కేవైసీ నమోదు చేసు కున్నారు. ఇంకా ఇంకా 3,41,973 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు. మెదక్ జిల్లాలో రేషన్ ఈకేవైసీ 80.03 శాతం పూర్తయిం ది. జిల్లా వ్యాప్తంగా 2,41,832 కార్డులు... 7,90,304 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేసుకున్నవా రు 6,32,457 మంది, ఇంకా 1,57,847 మంది కేవైసీ పూర్తిచేయలేదు. కొన్నిచోట్ల మృతిచెందిన వారి పేరిట ప్రతీ నెల ఉచితంగా రేషన్ తీసుకు ఒటున్నారు. ఎవరైతే ఈ-కేవైసీ నమోదు చేసుకోరో వారి కోటాను నిలిపివేయను న్నారు. సంగారెడ్డి: తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు మరోసారి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈమేరకు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులకు ఉ న్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. సంగారెడ్డి జిల్లాలో 4,47,375 తెల్ల రేషన్ కార్డులు ఉండగా, 15,08,162 మందికి ప్రతీ నెల సుమారు 9,542 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 2,41,832 తెల్లకార్డుల్లో 7,90,304 లబ్ధిదారులకు 4వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తున్నారు.ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల బియ్యం... ఒకేసారి ఆగస్టులో ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత వేసవిలోనూ మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో లబ్ధిదారులు ప్రతీనెల రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం తప్పనుంది. కానీ, మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఒకేసరి ఇవ్వడంతొ రేషన్‌దుకాణాల్లో స్థలం లేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# 'ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి'

**కొత్తగూడెం, జూలై 21 :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) ఆధ్వర్యం లో కొత్తగూడెం ఆర్సేటీ పరిధిలోని సీఎఫ్ఎల్ ప్రతినిధులు, సీఎస్‌పీలతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజినల్ మేనేజర్ పిజిఎన్ శర్మ మాట్లాడుతూ.. సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించ డంతో పాటు బ్యాంకింగ్ సేవల వినియోగాన్ని మరింత విస్తరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ప్రధానమం త్రి జన్ ధన్ యోజన ఖాతాల్లో కేవైసీ (ఖ్జ)




అప్‌డేట్ చేయని ఖాతాదారులకు వెంటనే రీ-కేవైసీ పూర్తి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త బ్యాంకు ఖాతాలు తెరవడానికి సీఎస్‌పీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యేలా సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు సమిష్టిగా పనిచేసి ఆర్థిక చేర్పును మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, కొత్తగూడెం ఆర్సేటీ ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, పీ పాయింట్ జిల్లా మేనేజర్ భానోత్ కిషోర్, సిఎఫ్ఎల్ సి సి, నాగేందర్, పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సీఎస్‌పీ, సిఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్.

**హైదరాబాద్ :**తెలంగాణలో చాలా రోజుల తర్వాత వర్షాకాలం ఫీల్ కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గత రెండ్రో జులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఆసిఫాబాద్, జగిత్యాల జిల్లాల్లో రాత్రి వేళల్లో కుండపోత వర్షం కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదు కానంతగా వర్షపాతం నమోదు కావడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 124 మి.మీ, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 109.5 మి.మీ వర్షపాతం రికార్డైంది.కాగా, రానున్న 24 గంటలు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజంతా ముసురు పడే అవకాశాలు



కనిపిస్తున్నాయన్నారు. రాబోయే మూడు గంటల్లో సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి , ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే మెదక్, సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తేలికపాటి మెదక్, సిద్దిపేట, జనగామ, హను మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు పడవచ్చునని అంచనా వేస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ ం⎕గనాథ్‌కు హైకోర్ట⎕తో చేదు అనుభవం

**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సూచించిన సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు






ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించి ంది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది.కోర్టు ఉ త్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాది ,కారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీ యమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.

## పీకి మరో అంతర్జాతీయ పెట్టుబడి.. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు



**అమరావతి, జులై 21:** దావోస్ సదస్సులో ఈ ఏడాది కుదర్చుకున్న మరో కీలక ఒప్పందం సాకారమయ్యే దిశగా ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ముం దుకు వచ్చింది. (మంగళవారం) రాష్ట్ర సచివా లయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయు డితో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృ త్వంలోని ప్రతినిధుల బృందం సమావేశమైంది. ఆంధ్రప్ర దేశ్‌లో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ముఖ్య మంత్రి చంద్రబాబుతో యుఏ ఈ ప్రతినిధుల బృందం చర్చించింది. ఈ ఏడా ది దావోస్ పర్య టన సందర్భంగా సీఎం చం ద్రబాబు నాయు డు చేసిన ఆహ్వానానికి స్పం దించిన యూఏ ఈ.. ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పా టుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహార శుద్ధి రంగంలో ఏపీలో వాల్యూ చైన్ ఏర్పాటు చేయా లని యూఏఈ నిర్ణయించింది. ఈమేరకు ఏపీ ప్రభుత్వం - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య భాగస్వా మ్యం ఏర్పాటైంది. ఈ భాగస్వామ్యంతో మామి డి, అరటి, కోకోతో పాటు వివిధ ఉద్యాన ఉత్ప త్తులను అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా వాల్యూ చైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. ఈ సమావేశంలో యూఏఈ ప్రతినిధుల బృందంతో పాటు మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, ఆంధ్రప్రదేశ్ ఆర్థికా

## ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ ఈఎన్‌సీ కుర్చీని వదలనంటున్న బాలునాయక్

పంచాయతీ రాజ్ ఈఎన్?సీ సీటులో మరో రెం డేళ్లు పాగా వేసేందుకు బాలునాయక్ పావులు కదుపుతున్నారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఈఎన్‌సీగా ఆయన నియమితు లయ్యారు. నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. రిటైర్‌మెంట్ కోసం ఏర్పాట్లు చేసుకోవాల్సిన తరుణంలో ఎక్స్‌టెన్షన్ కోసం బాలునాయక్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ సూచ నలను పక్కనపెట్టి వివాదస్పద నిర్ణయాలతో ఉ ద్యోగుల నుంచి వ్యతిరేకతను మూటగ ట్టుకున్న బాలునాయక్, జగన్ జమానాలో వైఎస్సార్సీపీ నేతల సేవలో తరించారనే ఆరోప ణలున్నాయి.గత వైఎస్సార్సీపీ హయాంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్‌సీగా బాలునాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉ ంది. అయితే రెండేళ్ల పొడిగింపు కోసం ఆయన తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రులకు, ఆ పార్టీ నేతలకు బాగా సహకరించారన్న ఆరోపణలున్న ఆయన కూటమి ప్రభుత్వంలోనూ హవా సాగి స్తున్నారు. గత రెండేళ్లలో బాలునాయక్? పనితీ రుపై



ఇంజినీర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. కొందరు ఆందోళనకూ దిగారు.బాలునాయక్ కొనసాగింపునకు సంబంధించిన ఫైల్ సాధారణ పరిపాలన విభాగానికి చేరింది. ఆయన ఇంఛార్జ్? ఈఎన్?సీగా 2022 డిసెంబర్ 1న బాధ్యతలు చేపట్టారు. వైఎస్సార్సీపీ పాలనలో ఆయణ్ని రెగ్యులర్ ఈఎన్?సీగా చేశారు. అంతకంటే ముందు సీఈగా విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగాధిపతిగా పనిచేశారు. 2014-2019 మధ్య టీడీపీ హయాంలో చేసిన సిమెంట్ రోడ్ల పనులకు బిల్లులు చెల్లించకుండా పనులపై క్వాలిటీ కంట్రోల్ బృందాలతో తనిఖీలు చేయించి రికవరీ పెట్టించడంలోనూ కీలకపాత్ర పోషించారన్న ఆరోప ణలున్నాయి.గత ప్రభుత్వంలో పెద్దిరెడ్డి కుటుంబసభ్యులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌కి చిత్తూరు జిల్లాలో ఏఐఐబీ సాయంతో చేపట్టిన రోడ్ల పనులు కేటాయించడం నుంచి బిల్లుల చెల్లింపుల వరకు సహకరించారని బాలునాయక్‌పై ఆరోపణ లున్నాయి. ఆ పనుల్లో నాణ్యతపై ఇటీవల వచ్చిన ఫిర్యాదులపైనా పూర్తిస్థాయిలో విచారణ జరగలేదు. అనేక కీలక విభాగాలను ఈఎన్‌సీని తన దగ్గరే పెట్టుకుని సీఈలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారన్న ఆరోపణలున్నాయి. పరిపాలన విభాగం, పీఎంజీఎస్‌వైలతో పాటు సీఈ దగ్గర ఉండాల్సిన విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని తన వద్దే పెట్టుకున్నారు. రూ.2300 కోట్లతో 4,000ల కిలోమీటర్ల రోడ్ల పనుల సాస్కీ ప్రాజెక్టును వేరే సీఈ నుంచి తన పరిధిలోకి మార్చుకున్నారు.బోర్డ్ ఆఫ్ ఇంజినీరింగ్ చీఫ్‌ల సమావేశంలో ప్రభుత్వ సూచనలకు విరుద్ధంగా జూనియర్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్లు, టెక్నికల్ ఆఫీసర్ల ఉద్యోగాలు రద్దుచేసి వాటి స్థానంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ల నియామకానికి ఈఎన్‌సీ ప్రతిపాదించారు. దీనికి వ్యతిరేకంగా డిప్లొమా ఇంజినీర్లు గత నెల 19న ఈఎన్?సీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈఎన్‌సీ నిర్ణయాలు వివాదాస్పదమై, ఇంజినీర్లు రెండు గ్రూపులుగా విడిపోయారు.అనేక ఇతర ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాలు అదనపు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంటే పంచాయతీరాజ్‌లో అనేక ఖాళీలున్నా వేల మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఇతర ప్రభుత్వ శాఖలకు పంపుతానన్నారు. కొందరు ఏఈ, ఏఈఈలకు డీఈలుగా ఉద్యోగోన్నతులు కల్పించి డిప్యుటేషన్‌పై ఇతర ప్రభుత్వశాఖలకు పంపేశారు. ఇంజినీర్ల ప్రమోషన్లలోనూ పెద్దఎత్తున ఆరోపణలొచ్చాయి. బాలునాయక్‌కు ఎక్స్‌టెన్షన్ ఇవ్వొద్దని ఇంజినీర్లు ప్రభుత్వానికి బాహాటంగానే విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూకబ్జాలో సూత్రధారి సీతారాం.. పాత్రధారి ఆయన కుమారుడు

**శ్రీకాకుళం, జులై 21:** వైసీపీ నేతలపై టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ గొడ్డలి పార్టీ అని, దానికి అధ్యక్షుడు జగన్ అంటూ వ్యాఖ్యాని ంచారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ అధ్యక్షుడి నుంచి దిగువస్థాయి నాయకుడి వరకూ అక్రమా లు, అరాచకాలు చేశారని ఆరోపించారు. భారత దేశంలో అత్యంత అరాచక పార్టీ వైసీపీ అంటూ ధ్వజమెత్తారు. 2019-24 మధ్య రాష్ట్రంలో ఫ్యాక్షన్ పరిపాలన సాగిందన్నారు. వైసీపీ అరాచక పాలనలో భూ కబ్జాలు, అధికార దుర్వినియోగం విచ్చలవిడిగా సాగిందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా పని చేసిన తమ్మినేని సీతారాం.. బతికున్న వ్యక్తిని



కాగితాల్లో చంపేసి ఆస్తులు కొట్టేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీలో అప్పటి ప్రతిపక్ష నేతను అసెంబ్లీలో అవమానపరిచిన వ్యక్తి తమ్మినేని అంటూ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. తమ్మినేని సీతారాం స్పీకర్ పదవికి అనర్హుడని ఆనాడే చెప్పానని తెలిపారు. వైసీపీ దొంగల పార్టీ అని దుయ్యబ ట్టారు. తమ్మినేని అక్రమాలపై మాట్లాడటానికి జగన్‌కు నోరు పడిపోయిందా అని ప్రశ్నించారు. ఓ సామాన్యుడి స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్లతో నీచంగా కొట్టే యాలని డాక్యుమెంట్లతో నీచంగా కొట్టే చూశారన్నారు. భూకబ్జాలో సూత్రధారి తమ్మినేని సీతారాం అని.. పాత్రధారి ఆయన కుమారుడని ఆరోపించారు. మాజీమంత్రి సీదిరి అప్పలరాజు వ్యవహారం రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. అప్పలరాజు కుమారుడు బైక్‌తో గుద్ది ఓ వ్యక్తిని చంపేస్తే.. ఆ స్థానంలో మరో వ్యక్తిని పెట్టి సాక్ష్యాలను తారుమారు చేశారని అన్నారు. 18 ఏళ్ల పిల్లాడని జగన్ సిగ్గు లేకుండా మాట్లా డుతున్నారంటూ మండిపడ్డారు. సొంత బాబాయినే గొడ్డలితో నరికి సాక్ష్యాలను తారుమారు చేసిన చరిత్ర జాగన్ ది అంటూ రవికుమార్ విరుచుకుపడ్డారు. సాక్ష్యాలను తారుమారు చేసి చట్టాన్ని తప్పుదోవ పట్టించే వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. నిరపరాధిని అపరాధిగా చేయాలని అప్పలరాజు ప్రయత్నించారన్నారు. చట్టం ఏ ఒక్కరి చుట్టం కాదని.. వైసీపీ నేతల అక్రమాలపై పోలీసులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు.

## తమ్మినేని సీతారం భూ అక్రమాలపై చర్యలుంటాయి



**అమరావతి, జులై 21 :** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం భూ అక్రమాలపై తప్పకుండా చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు ఉ ంటాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. (మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అనగాని మాట్లాడారు.గొడ్డలి పార్టీకి రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి అనగాని ధ్వజమెత్తారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే ఆర్ఎస్కేలు అని వెల్లడించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప.. వీటివల్ల ఏ ఒక్కరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే వారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారని అన్నారు. కొందరు, కొన్ని రాజకీయ పార్టీల నేతలు స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు ఓ నూతన సాంకేతిక విధానమని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.


## నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



**అమరావతి, జులై 21 :** వాక్ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న ప్రాథమిక హక్కు అని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. అయితే ఆ స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. ఇటీవల సోషల్ మీడియా వేదికల విస్తరణ తో కొందరు అసత్య ప్రచారాలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని.. వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ( మంగళవారం) ఏపీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్యూచర్ రెడీ ఏపీ పోలీస్ రీ ట్రీట్ టుడేస్ వర్క్ షాప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొని మాట్లాడారు.ఈగల్ ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చాం.రెండు రోజుల పాటు ఈ వర్క్‌షాప్ జరుగుతుందని.. రేపటి కార్యక్రమా నికి సీఎం చంద్రబాబు హాజరవుతారని హోం మంత్రి అనిత తెలిపారు. మీ సలహాలు, సూచనలు సీఎంకు ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వివిధ విభాగాలు అన్ని ఒకేచోట చేర్చామని వెల్లడించారు. ఈరోజు జరుగుతున్న రీట్రీట్ ఫ్యూచర్ రెడీ కార్యక్రమం చాలా ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. మహిళల మీద జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. గంజాయిని అరికట్టడం కోసం ఈగల్ ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చామని ప్రస్తావించారు. గంజాయి సాగును అరికట్టాం.పోలీసుల సహకారంతో గంజాయి సాగును అరికట్టామని హోం మంత్రి అనిత వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఎంతో అనుభవం ఉన్న నాయకుడని చెప్పుకొచ్చారు. 2028 నాటికి 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని ఆయన పూర్తి చేసుకుంటారని తెలిపారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఎవరేం చెప్పిన చంద్రబాబు వింటారని అన్నారు.

## ఏపీలో డేంజర్ బెల్స్.. కరోనా కొత్త వేరియంట్ కలకలం!

**అమరావతి, జులై 21:** ఆంధ్రప్రదేశ్‌లో చాప కింద నీరులా కరోనా మళ్లీ విస్తరిస్తోంది. ఒకప్పుడు కరోనా సృష్టించిన విలయతాండవం ఎవ్వరూ మరచిపోలేనిది. తల్లడిల్లుతూ పోయిన ప్రాణాలు ఇప్పటికీ కళ్ల ముందే కదిలాడుతున్నా యి. అలాంటి మహ మ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. వైఎస్సార్ కడప జిల్లాలో వెలుగుచూ సిన కోవిడ్ పాజిటివ్ కేసుల నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ రీసెర్చ్ సంస్థలో పరీక్షిస్తే ఆర్ఎఫ్ 5 వేరియంట్‌గా నిర్ధారించారు. అయితే, ఈ కొత్త వేరియంట్‌తో అంత పెద్ద ప్రమాదమేమీ లేదని.. అయితే దీర్ఘకాలిక వ్యాధులున్న వారు, వృద్ధులు, పిల్లలు, గర్భిణులు జాగ్రత్తగా ఉండా లని సూచిస్తున్నారు.తాజాగా వెలుగు చూసిన ఆర్ఎఫ్ 5 వేరియంట్ రకం ఏంట ంటే.. కోవిడ్ 2 వైరస్ కాలక్రమంలో ఒమిక్రా న్‌గా రూపాంతరం చెందింది. దీని మరో రూపం జేఎన్ 1 నుంచి ఎల్ఎఫ్ 7, 1.1.1 బ్రాంచ్‌లు ఏర్పడ్డాయి. వీటి రెండింటి కలయికే ఆర్ఎఫ్ 5



అని పుణెలోని శాస్త్రవేత్తలు తేల్చా రు.ఈ వేరియంట్ సోకిన వారికి దగ్గు, జలుబు, గొంతునొప్పి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరం ఎక్కువగా వస్తాయని వెంటనే టెస్టులు చేయించుకోవాలని వైద్యులు సూచిసు_న్నారు. మళ్లీ కరోనా విస్తరిస్తున్న సమయంలో ఇకపై ప్రజలు రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరిస్తూ, చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని సూచి స్తున్నారు. ముఖ్యంగా షుగర్, శ్వాస సంబంధిత సమస్యలు, గుండె, కిడ్నీ పేషెంట్స్ అప్రమత్తం గా ఉండాలని చెబుతున్నారు.కరోనా లక్షణాలు ఉన్నవారు తొలుత హోం ఐసోలేష న్‌లో ఉండా లని.. మూడు, నాలుగు రోజుల్లో తగ్గకపోతే వెంటనే వైద్యులను ఆశ్రయించాలని చెబుతు న్నారు.వెంటనే వైద్యులను ఆశ్రయించాలని చెబుతు తీవ్రంగా ఇబ్బంది పడితే ఆస్పత్రిలో చేర్పించి, వైద్యుల పర్యవేక్షణ మాత్రం తప్పనిసరి అని చెబుతున్నారు.కడప తర్వాత ఇప్పుడు గుంటూరులోనూ కరోనా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో మంగళగిరి ప్రాంతంలో ముగ్గురు వైరస్ బారిన పడగా.. ఇప్పుడు బాపట్ల జిల్లాకు చెందిన ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అయితే, ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని.. సీజనల్ కరోనా ఇన్ఫెక్షన్ అని వైద్యాధికారులు చెబుతున్నారు.

## 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

**అమరావతి, జులై 21:**గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొం దించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరించారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు.విధ్వంసమైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందుకెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021కల్లా




పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చే శారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్?కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డకి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశల పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.“ఐదేళ్ల వైఎస్సార్సీపీ విధ్వంస పాలనతో చాలా నష్టపోయాం. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలు మళ్లీ దారిలోకి వస్తున్నాయి. 2014-2019 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగాయి. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేశాం. మరో ఐదేళ్లు పాలన కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ విధ్వంసంతో పాలన మొదలుపెట్టారు.” - నిమ్మల రామానా యుడు, జలవనరుల శాఖ మంత్రిఎవరెంత హెచ్చరించినా ఖాతరు చేయలేదు: పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు కూడా ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారని ఆరోపించారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.

## పెనుకొండ తాగునీటి సమస్య పరిష్కారానికి మరో ముందడుగు




**అమరావతి, జులై 21:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండకు తాగునీటి సరఫరాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెనుకొండ పట్టణానికి తాగునీటి సరఫరా కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి 0.18 టీఎంసీల నీటిని కేటాయిస్తూ జీవో జారీ అయ్యింది. ఏవీఆర్ హంద్రీ-నీవా సుజల స్రవంతి(ఎచీూ) ప్రాజెక్టు నుంచి నీటిని కేటాయించనున్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ జీఓ ఆర్.టి. నెం.395ను విడుదల చేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, పెనుకొండ నగర పంచాయతీ తాగునీటి అవసరాలకు 0.18 టీఎంసీల నీటిని కేటాయించనున్నారు. అమృత్ 2.0 పథకం కింద తాగునీటి మౌలిక వసతులకు నీటిని వినియోగించనున్నారు. రాష్ట్ర జల విధానానికి అనుగుణంగా తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇంజినీర్-ఇన్-చీఫ్ సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. చేపట్టాలని ఇంజినీర్-ఇన్-చీఫ్‌ను సర్కార్ ఆదేశించింది. ఈ నిర్ణయంతో పెనుకొండ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి మరో ముందడుగు పడిందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985.
PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com